# టీకాల కార్యక్రమం విజయవంతం అయితే శిశు మరణాల రేటు తగ్గుతుంది

- మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు టీకాల కార్యక్రమం విజయం చాలా కీలకం
- టీకాలు వేయడం వల్ల శిశువులు ప్రాణాంతకమైన వ్యాధుల నుండి రక్షించబడతారు
- మూడు విడతలవారీగా ప్రత్యేక స్పెషల్ ఇమ్యునైజేషన్ క్యాంపెయిన్ డ్రైవ్‌లు
- క్యాంపెయిన్ డ్రైవ్ లు ఏప్రిల్ లో 21 నుండి జూన్ 30 వరకు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్15:** వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతం చేసినప్పుడే మాతా శిశు ఆరోగ్య రక్షణ ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు.మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో వైద్యాధికారులకు, ఫార్మసిస్టులకు,సూపర్వైజర్, సంబధిత సిబ్బందికి స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.గర్భిణీ స్త్రీలకు,చిన్నపిల్లలకి ఇచ్చే వ్యాధి నిరోధిక టీకాల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ...రొటీన్ ఇమ్యునైజేషన్ లో టీకాలు తీసుకోకుండా మిస్సయిన చిల్డ్రన్స్ గుర్తించి వారికి టీకాలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. దానికోసమని ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.ప్రతి అర్హత కలిగిన శిష్యులకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని సూచించారు.ప్రత్యేక స్పెషల్ ఇమ్యునైజేషన్ క్యాంపెయిన్ డ్రైవ్ మూడు రౌండ్లలో జరుగుతుంది అని తెలిపారు.మొదటి రౌండు ఏప్రిల్ లో 21 నుండి 28 వరకు రెండవ రౌండ్ మే 21 నుండి 28 వరకు మూడవ రౌండ్ జూన్ నెలలో 23 నుండి 30 వరకు వాక్సినేషన్ జరుగుతుందనీ తెలిపారు.వ్యాధి నిరోధక టీకాలను నిల్వచేసే ఈవిన్ అనే మొబైల్ అప్లికేషన్ పైన శిక్షణ ఇవ్వడం జరిగిందనీ అన్నారు.కోవిడ్ వ్యాక్సినేషన్ రూపొందించిన కోవిన్ పోర్టల్ లాగా గర్భిణులకు,చిన్నపిల్లల కోసం రూపొందించిన యు- విన్ పోర్టల్ గురించి పైన కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఇకనుండి వ్యాధి నిరోధిక టీకా తీసుకున్న చిన్న పిల్లల వివరాలు తప్పకుండా యు విన్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు,డిస్ట్రిక్ట్ ఎమనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్లు,ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై అడుగులు వేయాలి

- అంబేద్కర్ విగ్రహ దాత కోట తరుణ్ రెడ్డి





**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 15:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామ గ్రామపంచాయతీ సెంటర్ లో కోట రవీందర్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు కోట తరుణ్ రెడ్డి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అనే నినాదంతో దాతగా నిలువెత్తు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లయ్ రామచంద్ర నాయక్ విగ్రహావిష్కరణ చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటానని,గ్రామ ప్రజల మన్ననాలను పొందుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు నడిపించడానికి కృషి చేస్తానన్నారు. బురహాన్ పురం గ్రామ అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యవర్గ కమిటీ చింత వెంకన్న ఆటో, గుగ్గిల పుల్లయ్య,గుగ్గిల నరసయ్య,చింత వెంకన్న,సోమారపు సైదులు, పోలెపంగు వెంకన్న,గుగ్గిల గణేష్ ,అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముందుండి నడిపించారు..నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా పనిచేయాలని, అంబేద్కర్ సాధించిన విజయాలలో కొన్నినైనా నేటి యువత సాధించి ఆయన మార్గంలో నడవాలని కోరుకు న్నారు. అంబేద్కర్ అంటే విగ్రహం కాదు నిలువెత్తు జ్ఞాని అని, ఈ ప్రపంచంలో అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారు. అంటే ఆయ న రచించిన రాజ్యాంగమే ఈరోజు అందర్నీ నడిపిస్తుందన్నారు. గ్రామాల్లో ఉండే యువత చెడుకు దూరంగా ఉండి,లక్ష్య సాధన వైపు, అంబేద్కర్ఆశయాలనుముందుకునడిపే విధంగా పనిచేయాలన్నారు.

## సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 15:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని నోవోటెల్‌లో జరిగిన సీఎల్పీ సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పథకం, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక కీలక అంశాలపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు చర్చించారు.

## ఖైరతాబాద్ రేంజ్ ఆర్టీవోని మర్యాదపూర్వకంగా కలిసిన జితేందర్ రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్15:**

ఖైరతాబాద్ రేంజ్ ఆర్టీవో అధికారి ఎం.పురుషోత్తం రెడ్డిని మంగళవారం టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్,సాక్ష్యం దినపత్రిక ఎడిటర్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జితేందర్ రావు ఆర్టీవో పురుషోత్తం రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## ముంగిమడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో ధ్రువీకరణ కోసం పాఠశాల వివరాలపై తనిఖీ పరిశీలిస్తున్న జిల్లా ఏ ఎస్ సి సంతోష్



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 15:** జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలో యుడైస్ ప్లస్ వివరాలను ధ్రువీకరణ చేయడానికి థర్డ్ పార్టీ ద్వారా ఈ నెల 15 నుండి 21 వరకు మండలంలోని అన్ని పాఠశాలలో తనిఖీ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి బి.రాంమోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ తనిఖీ ని భాగంలో జిల్లా ఏ ఎస్ సిఅధికారి సంతోష్ ఆకస్మికంగా ఎం ఆర్ సి కార్యాలయంను మరియు ముంగిమడుగు ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు.అనంతరం తనిఖీ చేస్తున్న సమన్వయకర్త వీరబాబు వివరాలను ఏ విధంగా తనిఖీ చేస్తున్నారు అని పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.అనంతరం ప్రతి రోజు తనిఖీ చేసిన పాఠశాలల వివరాలను జిల్లా కార్యాలయంలో పంపాలని సూచించారు.ఎంఐఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీ , సీఆర్పీ లు నాగేశ్వరరావు , శేషుకుమార్, రవి, వీరన్న, నరహరి, ఐఈఆర్పి యాకాంబరం లు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను పరామర్శించిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్

- యాక్సిడెంట్లో గాయపడిన నవతెలంగాణ రిపోర్టర్ జిన్నా లచ్చయ్య
- అనారోగ్యంతో ఉన్న వేదా న్యూస్ రిపోర్టర్ బాష్పంగు వెంకన్న
- ఇద్దరికీ పది పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ వివేక్



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 15:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన జిన్నా లచ్చయ్య అనే జర్నలిస్ట్ బైక్ పై వెళ్తుండగా అనుకోకుండా ప్రమాద వశాత్తూ యాక్సిడెంట్ జరిగింది మరిపెడ కిసాన్ పరివార్ ఇంచార్జి వెంకటేశ్వర్లు వెంటనే విషయాన్ని సీఈఓ డాక్టర్ వివేక్ కి చెప్పారు వెంటనే వారు మానవతా దృక్పథం తో స్పందించి గాయపడిన నవతెలంగాణ రిపోర్టర్ జిన్నా లచ్చయ్య గృహానికి వచ్చి వారికి ధైర్యం చెప్పి తమ వంతుగా ఒక పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేసారు భాషిపొంగు వెంకన్న ను పరామర్శించిన డా వివేక్ భాష పొంగు వెంకన్న అనే జర్నలిస్ట్ తీవ్ర అనారోగ్యంతో కిడ్నీల సమస్యతో బాధపడుతున్నాడు అనే విషయం మరిపెడ మండల ఇన్చార్జిల ద్వారా తెలుసుకున్న డాక్టర్ వివేక్ వారి గృహానికి వెళ్లి వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పి తమ వంతుగా ఒక పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించాడు ప్రభుత్వాలు జర్నలిస్టులని ఆదుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిరయ్య అన్ని మండలాల ఇన్చార్జిలు వెంకటేశ్వర్లు వెంకన్న రవి విష్ణు శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు



## మైనర్లకు బైక్‌లు ఇస్తే - తల్లిదండ్రులకు కడుపు కోతే!: స్థానిక ఎస్సై సురేష్









**తొలి అక్షరం/నరసింహులపేట ఏప్రిల్ 15:** మైనర్ల చేతికి వాహనాలు ఇస్తే ప్రమాదాలు - అతివేగం, డ్రైవింగ్ విన్యాసాలతో ప్రాణాలు గాల్లో - మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దనిస్థానిక ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు తొలి అక్షరంతో ఆయన మాట్లాడుతూమైనర్లు బైక్, నాలుగు చక్రాల వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతోన్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. యుక్తవయసు టీవీలో డ్రైవింగ్ విన్యాసాలు, తెలియనితనం వారితో పాటు ఇతర వాహనదారుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. అధిక వేగం, మద్యం సేవించి బైక్, ఇతర వాహనాలు నడపడం, నిబంధనల్ని బేఖాతరు చేయడం వంటి కారణాలతో మైనర్లు అర్ధాంతరంగా మృతి చెందుతున్నారు. ఇంకెంతోమంది క్షతగాత్రులు అవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతున్నారు. ఆర్థిక స్తోమత అంతంతే ఉన్నా, అతిగారాబం కారణంగా తల్లిదండ్రులు రూ.లక్షలు పెట్టి బైక్‌లు కొనుగోలు చేసి వారికి బహుమానంగా ఇస్తున్నారు. కానీ ముందున్న ప్రమాదాలను గ్రహించలేకపోతున్నారు.జరిమానా - మూడు సంవత్సరాలు జైలు :మోటారు వాహనాల చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్సుకు దరఖాస్తు చేసేందుకు 18 సంవత్సరాలు పూర్తి అవ్వాలి. కానీ, ఆ వయసుకు ముందే మైనర్లు వాహనాలు నడుపుతున్నారు. ప్రమాదాల బారిన పడుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకుంటున్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులు, సంరక్షకుడితో పాటు మైనర్లకు కౌన్సెలింగ్ ఇస్తారు. అనంతరం మేజిస్ట్రేట్ రూ.5,000 నుంచి రూ.25,000 వరకు జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు.అని పోలీస్ అధికారులు తెలిపారు**పిల్లల్ని బైక్? మీద తీసుకెళ్తున్నారా? :** చాలా మంది స్కూల్ బ్యాగులు బైక్ హ్యాండిల్‌కు తగిలిస్తున్నారు. రోడ్ మలుపుల్లో హ్యాండిల్ తిరగక అదుపు తప్పి కింద పడే అవకాశం ఉంది.కొందరు ఆలస్యంగా ఇంటి నుంచి బయల్దేరతారు. స్కూలు టైం మించి పోతుందని వేగంగా లేదా రాంగ్ రూట్‌లో ప్రయాణాలు చేస్తున్నారు.పిల్లలు వాహనం మీద ఉన్నప్పుడు ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేయక పోవడం మంచిది. నాలుగు సంవత్సరాల లోపు చిన్నారుల్ని వెనక కూర్చోబెట్టుకోవద్దు.అర్ధరాత్రి దాటాక ఒకే బైక్?పై ముగ్గురు మైనర్లు అతివేగంగా ప్రయాణం చేస్తూ అదుపుతప్పి ప్రాణం పోయే అవకాశం ఉందని .అతి వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మైనర్ల చేతికి వాహనాలు ఇస్తే ప్రమాదాలు జరుగుతాయనడానికి ఈ దుర్ఘటన ఓ ఉదాహరణ.

## మళ్ళీ రవిచంద్రకే మానుకోట రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పీఠం

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 15:** మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా డిఎస్ రవిచంద్ర మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సుమారు దశాబ్దకాలంగా జిల్లా రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న డిఎస్ రవిచంద్ర మహబూబాబాద్ లో ఈరోజు జరిగిన జిల్లాసమావేశంలో తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షపీఠాన్ని దక్కించుకున్నారు సుమారు డెబ్భై మంది వరకు రైస్ మిల్లర్స్ పాల్గొన్న ఈ..సమావేశంలో అధ్యక్షులుగా డిఎస్ రవిచంద్ర ఎన్నిక కాగా, ప్రధానకార్యదర్శి గా మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా ఓలం కృష్ణమూర్తి నియామకం అయ్యారు తమ నియామకానికి సహకరించిన జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ బాధ్యులకు, సభ్యులకు జిల్లాఅధ్యక్షులు డిఎస్ రవిచంద్ర ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. త్వరలోనే పూర్తి కార్యవర్గం ఏర్పాటు జరుగుతుందని రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర తెలిపారు వరుసగా మరోసారి ఏకగ్రీవంగా జిల్లా రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులుగా ఎన్నికయిన డిఎస్ రవిచంద్ర ను పలువురు అభినందించారు.

